క్లుప్తంగా

రాజీనామా

చిట్యాల: మండలంలోని నైన్‌పాక శ్రీలక్ష్మీనరసింహస్వామి (నాపాక) ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ వరంగల్‌కు రాజీనామా పత్రాన్ని అందజేసినట్లు కమిటీ చైర్మన్ బీరవోలు రాంరెడ్డి, కమిటీ సభ్యులు దుద్దికూరి పుష్పలత, పెండెల రజిత, బిక్కునూరి సుదర్శన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనులపై సమీక్ష



పలిమెల: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి ఉపాధిహామీ పనులపై మండల అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో ప్రతి రోజు 30 మంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పించాలని ఆదేశించారు. అలాగే అన్ని గ్రామాల్లో కొత్తగా నర్సరీలు ఏర్పాటు చేసేందుకు ఎర్ర మట్టి తొలగించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఏపీఓ సునీత, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రశాంత్, సాంబశివుడు, పంచాయతీ సెక్రెటరీలు శ్రీధర్, మదన్, వినయ్, పీటర్‌పాల్, సాల్మన్, సీఓ షారూఖ్ ఖాన్ పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న చాంద్‌పాషా



రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని చిన్నకోడేపాక గ్రామానికి చెందిన మహ్మద్ చాంద్‌పాషా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చిన్నకోడేపాక గ్రామంలోని హనుమాన్ టెంపుల్‌లో మొక్కుకున్నాడు. ఈ మేరకు అధికారంలో రావడంతో బుధవారం మొక్కులు చెల్లించుకున్నాడు. గతంలో 2004లో కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు ఇలానే మొక్కు చెల్లించుకున్నాడు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని 163 నంబర్ జాతీయ రహదారిపై వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు, పేరూరు ఎస్సై రమేష్ సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో బుధవారం వాహన తనిఖీలను నిర్వహించారు. వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు మండల పరిధిలోని జగన్నాథపురం జంక్షన్, మొరుమూరు కాలనీ వద్ద ప్రతీ వాహనాన్ని చేశారు. వాహనాల్లోని వస్తువులను, బ్యాగులను సోదాలు చేశారు. పేరూరు ఎస్సై రమేష్ కృష్ణాపురం వద్ద వాహనాలను తనిఖీ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు కాలనీలో బుధవారం వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు తెలుపాలని సూచించారు.

బియ్యం అందజేత

వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన మొడెం కృష్ణయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేశారు. దేవయ్య, కృష్ణబాబు, కుమారి, బూలక్ష్మి, ఆదినారాయణ, నాగేశ్వరరావు, బాబూరావు, రవీందర్ ఉన్నారు.

ఆట వస్తువుల పంపిణీ

వాజేడు: మండల పరిధిలోని పెద్ద గొళ్లగూడెం గ్రామంలో బుధవారం యువతకు ఆట వస్తువులను సర్పంచ్ జెజ్జరి మేనక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీ బాల్ కిట్లను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఎస్ తాడ్వాయి: వర్షాలపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తుపాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. వాగులు పొంగిపొర్లితే ఎవరు కూడా దాటే ప్రయత్నాలు చేయొద్దన్నారు. జంపన్న వాగు పరిసరాల్లోని గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం అజాగ్రత్తగా ఉండరాదని సూచించారు.

రేగొండ: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్యాలలో..



మొగుళ్లపల్లిలో..



పలిమెల: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయం

భూపాలపల్లి అర్బన్: అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయమని పలువురు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పంచశీల పతాకావిష్కరణ చేశారు. భారత రాజ్యాంగం, హక్కుల కోసం అంబేడ్కర్ చేసిన కృషిని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయంలో కూడా అంబేడ్కర్ చిత్రాపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ స్టేడియంలో అంబేడ్కర్ విగ్రహానికి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు.



భూపాలపల్లి అర్బన్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జీఎం



కాళేశ్వరంలో..

భూపాలపల్లి రూరల్: అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి విద్యార్థి, కులసంఘాలు, పలు కమిటీల నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు నివాళులర్పించారు. అలాగే

ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..

ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకుడు కొత్తూరి రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దొమ్మటి రవీందర్, కండె రవి, హరీష్, మహర్షి, దశరథం, అంబాల నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహనికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ వెలిశెట్టి స్వర్ణలతసురేష్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్కటి రాజయ్య, టేకుమట్ల మాజీ మండల అధ్యక్షుడు మారెపెల్లి కొమురయ్య, మోతె రాజమౌళి, జెట్టి మహేందర్, సదానందం, రాజేష్, సమ్మయ్య, తిరుపతి, రమేష్, కుమార్, కై రత్, రాజేందర్, కొలుగూరి రాజేందర్, మచ్చ రాజయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలి

పలిమెల: అంబేడ్కర్ అందించిన రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలని కేవీపీఎస్ మండల అధ్యక్షుడు పాగె పొట్టయ్య అన్నారు. బుధవారం మండలంలోని పంకెన గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాగె సంతోష్, సర్పంచ్ బొచ్చు శ్రీను, సమ్మయ్య, కిష్టయ్య, పోచయ్య, పురుషోత్తం, వంశీ, బక్కయ్య, ఎర్ని శ్రీను, వెంకట్, సుధాకర్, అయూబ్ ఖాన్, సురేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మండల కేంద్రమైన తాడిచర్ల, కొయ్యూరు గ్రామాల్లో అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం నాయకులు నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ విజయగిరి సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నరేష్, సమ్మయ్య, వినయ్, రామయ్య, సంపత్, మల్లేష్, రాజేందర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని నవాబుపేట గ్రామంలో అంబేడ్కర్ వర్ధంతిని అంబేడ్కర్ యువజన సంఘం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి నర్సయ్య, మొగిలి, వెలుగు ప్రిన్సిపాల్ భిక్షపతి, వైస్ ప్రిన్సిపాల్ సత్యం, అంబేడ్కర్ రాష్ట్ర కమిటీ నాయకుడు పుల్ల మల్లయ్య, మండల అధ్యక్షుడు ప్రభాకర్, రాజేందర్, కిరణ్, నేరేళ్ల ఓదేలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మన్, దబ్బెట అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో అంబేడ్కర్ వర్ధంతి సర్పంచ్ వేమునూరి రమాదేవి, ఎంపీటీసీ దుర్గయ్య నిర్వహించారు. పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. సర్పంచ్ మోటె ధర్మారావు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావైన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు బండారి రాజు, మంగళపల్లి శ్రీనివాస్, కానిస్టేబుల్ సారంగపాణి, సత్యం, ఎల్లయ్య, సానయ్య, ఉప సర్పంచ్ సరోజన బాపురావు, రాజయ్య,రత్నాకర్, సుమన్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. బీజేపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోరె రవీందర్‌రెడ్డి, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్‌లో..

రేగొండ: మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ చైర్మన్ కొలేపాక భిక్షపతి ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. చిలువేరు సంపత్, మైస రమేష్, పున్నం రవి, పట్టెం శంకర్, వీరజ్, రామకృష్ణ, గణపతి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. జాతీయ రాహదారిపైన ఉన్న అంబేడ్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంతో పాటు మండల పరిషత్ కార్యాలయం, గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. కాటారం ప్రధాన కూడలిలో గల అంబేడ్కర్ విగ్రహనికి కాంగ్రెస్ నాయకులు, మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ పంతకాని సమ్మయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, కడారి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..



మల్హర్: కొయ్యూరులో..



టేకుమట్ల: ఆశిరెడ్డిపల్లిలో..



టేకుమట్లలో..



కాటారం: నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు

నియంతృత్వ పాలనతోనే ఓటమి

భూపాలపల్లి రూరల్: నియంతృత్వ, కుటుంబ, అవినీతి పాలనతోనే బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలయిందని ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం బాతాల రాజు భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య, రైతు స్వరాజ వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటక సమ్మయ్య, ఉత్తర తెలంగాణ మాల సంఘాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ మాట్లాడారు. అసెంబ్లీకి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ని తెలంగాణ ప్రజలు తిరస్కరించడంపై ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రశ్నించే గొంతులపై కొనసాగిస్తున్న అప్రకటిత నిషేధాన్ని, నిర్బాంధాన్ని వెంటనే ఎత్తివేయాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, శ్రీధర్, అక్కల బాపు, రాదండి దేవేందర్,మారేపల్లి మల్లేష్ తదితరప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

రేగొండ: భాగిర్థిపేట ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు రేవూరి అనిత రెడ్డి ఆధ్వర్యంలో అబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సంతోష్, చిట్టిబాబు, దీపక్, అనిల్, నరేష్ పాఠశాల స్టాప్ సెక్రటరీ రాజయ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, రాజు, భాగ్యలక్ష్మి, మురళి, అనురాధ, సూదం సాంబమూర్తి, సనత్ కుమార్, రమేష్, సరిత, చంద్రమౌళి, రఘు తదితరులు పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు

ముంపు ప్రాంతాల పరిశీలన



వెంకటాపురం(కె): పెంకవాగును పరిశీలిస్తున్న అధికారులు



వాజేడు: ముంపునకు గురయ్యే రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

వాజేడు: మిచాంగ్ తుపాన్ ప్రభావంతో ముంపునకు గురయ్యే ప్రాంతాలను బుధవారం మండల ప్రత్యేకాధికారి సర్ధార్ సింగ్, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ చంద్ర వర్మ పరిశీలించారు. మండల పరిధిలోని టేకులగూడెం గ్రామ చివరన ఉన్న గోదావరి ముంపునకు గురయ్యే ఛత్తీస్‌గఢ్, తెలంగాణ 163 నంబర్ జాతీయ రహదారిని చూశారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి సూచించారు.

వెంకటాపురం(కె): మండలంలో మిచాంగ్ తుపాన్ ప్రభావం పరిస్థితులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రత్యేక అధికారి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆలుబాక, పెంకవాగు, జిన్నెలవాగు తిప్పాపురం గ్రామల్లో తుపాన్ ప్రభావం వల్ల నష్టాన్ని పరిశీలించారు. తుపాన్ ప్రభావం మండలంలో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ అద్దూరి బాబు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

దిక్కుతోచని స్థితిలో రైతులు

టేకుమట్ల: రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి పత్తి, వరి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరి పంట కోతకొచ్చే సమయానికి వర్షాలు కురుస్తుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయకపోవడంతో మరికొంత మంది వరి రైతులు కోసిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. కూలీల కొరతతో ఎక్కడి పత్తి అక్కడే ఉండగా ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు పత్తి రైతులు దిగాలు చెదుతున్నారు. వేల ఎకరాల్లో వరి, పత్తి రైతులు అకాల వర్షాలకు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మహాముత్తారం: రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వర్షానికి పంటలు నేలమట్టమయ్యాయి. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. అదేవిధంగా పత్తి చేలల్లోని పత్తి తడిసి నల్లబారే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. చేతికొచ్చిన పంటలు అకాల వర్షంతో దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



మహాముత్తారం: కనుకునూర్‌లో నేలకొరిగిన వరి



రోడ్డుపై ఆరబోసిన ధాన్యంపై కప్పిన పరదాలు



మహాముత్తారం: ధాన్యంపై కప్పిన పరదాలపై నిలిచిన నీరు

ధాన్యంపై పరదాలు కప్పుకోవాలి

మహదేవపూర్: వర్షం కురుస్తున్నందున ధాన్యం రాశులపై రైతులు పరదాలు కప్పుకోవాలని డీఎల్‌పీఓ సుధీర్ కుమార్ అన్నారు. మండలంలోని బొమ్మపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎల్‌పీఓ బుధవారం సందర్శించి మాట్లాడారు. తుపాను వల్ల వర్షలు కురుస్తున్నాయని, రైతులు ధాన్యంపై టార్పాలీన్‌లను కప్పి ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సుధీర్‌కుమార్

ఉమామహేశ్వర ఆలయంలో పడిపూజ

మహదేవపూర్: మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆలయంలో బుధవారం అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. అయ్యప్ప 18 మెట్లకు పూజ, అభిషేకం, నిర్వహించి అయ్యప్ప స్వాములకు, సాధారణ భక్తులకు అయ్యప్ప మహప్రసాదన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు సుధాకర్, గుడల శ్రీనివాస్, బాలయ్య, భక్తులు పాల్గొన్నారు.



పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు